విశాలాంధ్ర
విజయనగరం
పేజి నెం. 8
సోమవారం 05, ఆగస్టు 2024

జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-డెంకాడ: ఆదివారం డెంకాడ గ్రామంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం డెంకాడ చాపల బజారు వద్ద స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది జనసేన పార్టీ కార్యకర్తలు అభిమానులతో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు ఈ కార్యక్రమంలో డెంకాడ మండల కోఆర్డినేటర్ పైలశంకర్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు మహంతి శివ పాల్గొన్నారు. రొంగలి వెంకటరావు, బోనులు రమణ సత్తిబాబుమొగంటి సంతోష్ కుమార్ కిలపర్తి శంకర్ దిలీప్ కుమార్, రమణ సహకారంతో నమోదు కార్యక్రమం జరిగింది.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, న్యూసెన్సు చేస్తూ, ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై దాడులు చేయాలని, వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా ఎస్పీ ఇచ్చిన స్పష్టమైన ఆదేశాలతో పోలీసు యంత్రాంగం జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 3న దాడులు నిర్వహించింది. ఇందులో భాగంగా లే-అవుట్లు, శివారు ప్రాంతాల్లోను, బహిరంగంగా మద్యం సేవించిన వారిపై పోలీసు అధికారులు, సిబ్బంది దాడులు నిర్వహించి, ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్న 171మంది మందుబాబులపై కేసులు నమోదు చేసారు. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా ముందుగా గుర్తించిన ప్రాంతాల్లో డైనమిక్ వాహన తనిఖీలను కొనసాగించి, ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వారిపై ఒక కేసు, మద్యం తరలిస్తున్న వారిపై 2 కేసులు, పశువుల అక్రమ రవాణకు పాల్పడుతున్న వారిపై 2 కేసులు నమోదు చేసారు. పశువులను అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసి, 22 పశువులను, 2 వ్యానులను సీజ్ చేసామని తెలిపారు. మద్యంను అక్రమంగా తరలిస్తున్న మరో ఇద్దరిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి 43 మద్యం బాటిళ్ళను సీజ్ చేసామన్నారు. అంతేకాకుండా, పేకాట ఆడుతున్న వారిపై దాడులు నిర్వహించి, వారిపై కేసు నమోదు చేసారు. జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు, డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టిన పోలీసు అధికారులు మద్యం సేవించి వాహనాలను నడిపిన వారిపై 15 కేసులు, ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన 366 మంది వాహనదారులకు రూ.87,660/-లను ఈ-చలానాలను విధించినట్లుగా తెలిపారు.

మహిళా సాధికారతే చంద్రన్న లక్ష్యం

విజయనగరం జిల్లా పార్లమెంటరీ మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి ఆరతి సాహూ

విశాలాంధ్ర-చీపురుపల్లి : రాష్ట్రంలో మహిళా సాధికారతే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు పాలనలో పరిపాలన కొనసాగు తుందని విజయనగరం పార్ల మెంటరీ మహిళా కార్యనిర్వాహ కార్యదర్శి ఆరతి సాహూ అన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆమె విలేకరులతో మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండటానికి చంద్రన్న పథకాలు ఎంతగానో దోహదపడుతున్నాయి అన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఎన్నో విధాలుగా కష్టాలు ఎదుర్కొన్న మహిళలకు చంద్రన్న పాలనలో ఊరట కలుగుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ తో పాటు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం చంద్రన్న పాలనకు నిదర్శనం అన్నారు. కేంద్ర బడ్జెట్లో సైతం మహిళలకు రాయితీలు కల్పించడం హర్షనియమన్నారు. గత పాలనలో మహిళలు వేధింపులకు గురి కావడం అప్పటి పాలకులు పట్టించుకోకపోవడం జరుగుతుం దదన్నారు. ప్రస్తుత హోం మంత్రి తానేటి వనిత మహిళా సంరక్షణ పట్ల ప్రత్యేక దృష్టి సారించడం హర్షనేమన్నారు. రాష్ట్రంలో చంద్రన్న తో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్రంలో మోడీ ప్రభుత్వం సైతం మహిళా సంక్షేమం అభివృద్ధి పట్ల దృష్టి సారిస్తున్నారని ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

జి ఓ 117 రద్దు తరువాతే పనిసర్దుబాటు చేయాలి

ఏపిటిఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జెసి రాజు

విశాలాంధ్ర-బొబ్బిలి : పాఠశాల విద్యను అస్తవ్యస్తం చేసిన , అనేక పాఠశాలలు మూసివేతకు, వేల పాఠశాలలను ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మార్చిన, ప్రాథమిక విద్యారంగాన్ని నిర్వీర్యం చేసిన 117 వ జిఓ ను రద్దు చేసిన తరువాతే పని సర్దుబాటు ప్రక్రియ నిర్వహించాలని ఏపిటిఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జె సి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక ఎన్ జి ఓ హోమ్ లో ఎపిటిఎఫ్ వివిధ మండలాల ప్రతినిధులతో అత్యవసర సమావేశాన్ని గౌరవాధ్యక్షులు జోగినాయుడు నిర్వహించారు. సమావేశంలో జె సి రాజు మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం గతప్రభుత్వ విధానాలనే కొనసాగిస్తూ విద్యార్థుల ఉపాధ్యాయులను, తల్లితండ్రులను ఆందోళనకు గురిచేస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో 117వ జిఓ ను రద్దు చేస్తామని , అస్తవ్యస్థమైన విద్యారంగాన్ని గాడిన పెడతామని మాట ఇచ్చారన్నారు. తక్షణమే 117 జి ఓ రద్దుచేసివిద్యాశాఖలో నెలవారీ పదోన్నతులు ఇవ్వాలని ఆ తరువాతే పని సర్దుబాటు ప్రక్రియ నిర్వహించాలని డిమాండ్ చేశారు. నేటికి 117వ జి ఓ రద్దు చేయకుండా పని సర్దుబాటును ఆదేశాలు ఇవ్వటం ఎంతవరకు సమంజసమని అన్నారు. ఈ సంవత్సరం జనవరి నెల నుండి జూన్ వరకు చాలా మంది ఉపాధ్యాయులు పదవీవిరమణ చేశారని, ఉపాధ్యాయ ఖాళీలు ఇప్పటిలో భర్తీ చేసే అవకాశం కనిపించటం లేదని తక్షణమే పదోన్నతులు కల్పించి ఆ తరువాతే పని సర్దుబాటు చేయాలన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బి పద్మావతి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఏ మాధ్యమంలో పరీక్షలు రాయాలో ప్రభుత్వం స్పష్టత నివ్వాలన్నారు. తెలుగు మాధ్యమంలో పరీక్షలు రాయటానికి అవకాశం కల్పించాలని ఆమె కోరారు.సమావేశంలో సింహాచలం, ప్రవీణ్ కుమార్, ఎల్లయ్య, రామ కృష్ణ, లక్ష్మణరావు, దర్శనం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వివాదాస్పదంగా మారిన పోస్టల్ శాఖ స్థలం!

- ఇంతకీ ఆ స్థలం ఎవరిది?
- హెచ్చరిక బోర్డు ఏర్పాటుచేసిన పోస్టల్ శాఖ
- ఎటూ తేల్చని రెవిన్యూ శాఖ
- ప్రస్తుతం స్థానికులు ఆక్రమణ చెరలో వున్న స్థలం

విశాలాంధ్ర-మెరకముడిదాం: మెరకముడిదాం మండలం గర్భా%శీ% గ్రామంలో గల బస్సు స్టాండ్ కు ఆనుకొని వున్న సర్వే నెంబర్ 246-4 లు వున్న 25 సెంట్లు స్థలం విషయం గత కొన్ని సంవత్సరాలు నుండి వివాదాస్పదంగా మారింది. ఇంతకీ ఆ స్థలం పోస్టల్ శాఖదా? లేక ప్రయివేటు వ్యక్తులుదా? అన్నది తేల్చాల్సిన భాధ్యత రెవిన్యూ అధికారులపై ఉంది. అయితే ఈ స్థలాన్ని పోస్టల్ శాఖ 1982 సంవత్సరంలో ప్రభుత్వం వద్ద 300 రూపాయిలుకు 20 సెంట్లు స్థలాన్ని కొనుగోలు చేసినట్లు పూర్తి ఆదారాలు పోస్టల్ శాఖ వద్ద వున్నాయి. అయితే పోస్టల్ శాఖ గర్భాం సబ్ పోస్టాఫీస్ కు పక్కా భవనం మంజూరు చేయకపోవటంతో స్థలం ఖాళీగా విడిచిపెట్టినట్లు పోస్టల్ శాఖ వర్గాలు ద్వారా తెలిసింది. అందువల్ల ఇది పోస్టల్ శాఖ స్థలం, దీనిని ఆక్ర మించిన వారు శిక్షార్హులని బోర్డు కూడా ఏర్పాటు చేయటం జరిగింది. అయితే ప్రస్తుతం అక్కడ స్థలం విలువ సెంటు లక్షల్లో ధర పలుకుతుంది. పోస్టల్ శాఖ భవనం నిర్మించకపోవటంతో ప్రస్తుతం స్థానికులు కొంతమంది పశువులుకు ఉపయోగించుకోగా, మరికొంతమంది ఆక్రమణకు పాల్పడుతున్నారు. సర్వే నెంబర్ 246-4 లో వున్న స్థలం పోస్టల్ శాఖది కాదని, పక్కా జిరాయితీ భూమి తనదే అంటూ గర్భాం గ్రామానికి చెందిన పల్లేడ అన్నపూర్ణ భర్త బంగార్రాజు ఉన్నతాధికారులుకు ఫిర్యాదు చేయటం జరిగింది. గత కొన్ని నెలలు క్రితం ఈ స్థలం చుట్టూ అన్నపూర్ణ కంచె వేసినప్పటికీ పోస్టల్ శాఖ ఫిర్యాదుతో రెవిన్యూ, పోలీస్ శాఖలు ఆధ్వర్యంలో కంచెను తొలగించటం జరిగింది. ప్రస్తుతం ఒక ప్రక్క పోస్టల్ శాఖ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయటం, ఇంకో ప్రక్క అన్నపూర్ణ రాళ్లు వేసి స్థలాన్ని ఆక్రమించటం జరిగింది. ఇలా రెండు వర్గాలు మధ్య స్థల వివాదం వున్నా రెవిన్యూ అధికారులు ఎవరిది ఈ స్థలం అన్నది తేల్చకపోవటం రోజు రోజుకు వివాదం ముదురుతుంది. ఇంతకీ ఈ స్థలం ఎవరిది అన్నది ప్రశ్న ఉత్పన్నమవుతుంది. అన్నపూర్ణ వద్ద పక్కా ఆధారాలు వున్నప్పుడు ఇన్ని సంవత్సరాలు నుండి స్థలాన్ని ఆక్రమించుకోకుండా ఇప్పుడే ఎందుకు స్థలాన్ని ఆక్రమిస్తున్నారని పలువురు నుండి పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. స్థలం విషయం పలుమార్లు పోస్టల్ శాఖ రెవిన్యూ అధికారులును ఆశ్రయించినా ఎటూ తేల్చకపోవటంతో రోజు రోజుకు స్థల వివాదం జటిలం అవుతుంది. భవిష్యత్ లో ఎటువంటి పరిణామాలు జరిగినా రెవిన్యూ శాఖ భాధ్యత వహించాల్సిన పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది. అందువలన స్థల వివాదం పరిష్కారం చేసే భాధ్యత రెవిన్యూ శాఖపై ఉంది. ఏది ఏమైనా ఈ స్థలం ఎవరిది అన్నది తేల్చాల్సిన భాధ్యత రెవిన్యూ శాఖపై ఉన్నందున, భవిష్యత్ లో పరిణామాలు ఎలా మారుతాయో వేచిచూడాల్సిందే.

నామినేటెడ్ పోస్టులపై తెలుగుతమ్ముళ్ళ ఆశలు

ఎస్ఎంసీ కమిటీలు సైతం టీడీపీ ఖాతాలోకే..!

ఎల్లారమ్మ కమిటీ చైర్మన్ ఎవరో..!

విశాలాంధ్ర-జామి: రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టుల భర్తీకి త్వరలో కూటమి సర్కార్ సిద్ధమవుతున్న వేళ మండలంలోని పలు నామినేటెడ్ పోస్టుల కోసం తెలుగుతమ్ముళ్ళు ఆశలు పెట్టుకుంటున్నారు. నియోజకవర్గ స్థాయిలోని కొన్ని పదవులకోసం కొందరు ఆశ పడుతుండగా స్థానికంగా ఉండే పలు పోస్టులు ఎలాగైనా ఇవ్వాలని పలువురు కీలక నేతల వద్ద విన్నవించుకుంటున్నారు. ఇప్పటి అన్ని పాఠశాలలకు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీల ఎన్నికలను ఈనెల న నిర్వహించనున్నారు. అయితే ఈఎన్నికలలో టీడీపీ తరుపున పోటీ చేసేందుకు అనేకమంది ముందుకు రాగా, వైసీపీ నుంచి ఎవరూ ముందుకు రావడం లేదని తెలిసింది. దీంతో అంతా వన్సైడే అంటూ వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. దీంతో అనేకమంది ఆయా గ్రామాలలో ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ పదవులు కావాలని కోరుతున్నారు. దీనిపై ఆయా గ్రామాల నేతలు చర్చలు జరుపుతున్నారు.

ఎల్లారమ్మకమిటీ చైర్మన్ పదవి ఎవరికో..!

మండలంలో కీలకమైన పదవులలో జామి శ్రీఎల్లారమ్మ కమిటీ చైర్మన్ పదవి అత్యంత కీలకంగా భావి స్తారు. గత అయి దేళ్ళగా వైసీపీ వర్గీయులు కమిటీ చైర్మన్గా ఉండి అమ్మవారి ఉత్స వాలను నిర్వహి స్తున్నారు. ఇప్పుడు ప్రభుత్వం మారడం తో తెలుగుతమ్ముళ్ళకు అవకాశం వచ్చింది. దీంతో ఈకమిటీ చైర్మన్ పదవి కోసం అనేకమంది పోటీ పడుతున్నారు. ఇప్పటికే పలువురు పేర్లు వాడుకలోకి వస్తున్నాయి. ఇక డైరక్టర్ పదవులు కోసం సైతం పలు సామాజిక వర్గాలనుంచి పోటీ ఉంది. త్వరలో ఈపోస్టుల కోసం మండల నేతలు జాబితాలను తయారు చేసి స్థానిక ఎమ్మెల్యేకు అందజేయనున్నారు. ఇదిలా వుండగా తెలుగు తమ్ముళ్ళలో రెండు వర్గాలు ఉండడంతో ఎవరికి ఏపదవి వరిస్తోందోనని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

లెండి ఫ్రెషర్స్ ఇండక్షన్ ప్రోగ్రాంలో స్ఫూర్తిదాయకమైన ప్రసంగం

విశాలాంధ్ర -డెంకాడ: జొన్నాడ లెండి కళాశాలలో జరిగిన ఫ్రెషర్స్ ఇండక్షన్లో కొత్తగా చేరిన బి.టెక్ విద్యా ర్థులకు హైదరాబాద్లోని ఇంగ్లీషు & ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఈఎఫ్ఎల్యూ) సీనియర్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ జి.సువర్ణ లక్ష్మి భాష, జీవితం అనే అంశంపై ఆలోచింపజేసే ప్రసంగం చేశారు. ప్రొఫెసర్ సువర్ణ లక్ష్మి ఇంజనీరింగ్ విద్యలో భాష యొక్క కీలక పాత్రను నొక్కిచెప్పారు, ఈ రంగంలో విజయం సాధించడానికి కమ్యూనికేషన్లో విశ్వాసం అవసరమని నొక్కి చెప్పారు. భాషా నైపుణ్యాలు విద్యార్థులకు వారి భవిష్యత్ కెరీర్లో వారి ఆలోచనలు. అవసరాలను సమర్థవంతంగా తెలియజేయడానికి ఎలా శక్తినివ్వగలవో ఆమె హైలైట్ చేసింది. ఇంజి నీరింగ్ విద్యలో ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కొనేలా ఓరియంటేషన్ ప్రోగ్రామ్ విద్యార్థులను తీర్చిదిద్దుతుందని ప్రిన్సిపాల్ రామారెడ్డి పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హరిబాబు తమ్మినేని, ప్రొఫెసర్ సువర్ణ లక్ష్మి హైదరాబాద్ నుండి తన నైపుణ్యాన్ని విద్యార్థులతో పంచు కోవడానికి ఆమె చేసిన కృషికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆంగ్ల విభాగానికి చెందిన శ్రావణి, రేవతి మరియు ఎండీ రెజ్వాన్తో సహా హెచ్ఓడి డాక్టర్ దుర్గా శైలజ, ఆమె బృందం ఈ స్ఫూర్తిదాయకమైన చర్చ ఫ్రెషర్స్ తమ ఇంజనీరింగ్ ప్రయాణాన్ని ఆత్మవిశ్వాసంతో మరియు వారి విద్యావృత్తిపరమైన విషయాలలో భాష ప్రాముఖ్యతను తెలియజేశారు.

ప్రతి ఇల్లు గ్రంధాలయంగా వుండాలి

ఆశయ రూరల్ లైబ్రరీ అధ్యక్షుడు రెడ్డి రమణ

విశాలాంధ్ర- చీపురు పల్లి : చీపురుపల్లి మండలం రావివలస గ్రామంలో గ్రామ యువత ఇదదాసుల సతీష్ పిలుపు మేరకు సంచార లైబ్రరీను తీసుకు వెళ్ళడం జరిగింది. ఆశయ యూత్ అసోసియేషన్ మరియు ఆశయ రూరల్ లైబ్రరీ వారి ఆధ్వర్యంలో నడుపుతున్న సంచార గ్రంధాలయం గ్రామంలో పర్యటన చేశారు విద్యార్థులకు, యువతకు పుస్తక పఠనం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ మాట్లాడుతూ ఈరోజు కాలి దొరుకుతే చాలు యువత చరవాణి కలక్షేమం చేస్తున్నారు వారిని పుస్తక వైపు చేయాలని లక్ష్యం తో సంచార గ్రంధాలయం ద్వారా పుస్తక పఠనం మీద అవగాహన కల్పిస్తున్నామని పుస్తకం సామాజిక జీవితంలో ఒక బాగం కావాలి. పుస్తకాలు వికసింపచేయడమేకాదు, భాషను సజీవం చేస్తాయి. కొత్త సంస్కృతులను పరిచయం చేస్తాయి. మంచిచెడులను బేరీజు వేయడానికి అవసరమైన విచక్షణను కలిగిస్తాయి. అది దృశ్య మాధ్యమం కన్నా శక్తిమంతమైనది. అందుకే గ్రంథాలయాలకు విద్యార్థులు వెళ్లి చదువుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మానవీయత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు బి.వి. గోవిందారాజులు, గ్రామ యువత విద్యార్థులు పాల్గొన్నారు

గ్రంధాలయం లో చదవడం మాకిష్టం

విశాలాంధ్ర-తెర్లాం:తెర్లాం శాఖా గ్రంధాలయంలో ఆదివారం చదవడం మా కిష్టం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పుస్తక పఠనం వలన విద్యార్థులకు మేలు జరుగుతుంది అని స్థానిక గ్రంధాలయ అధికారి సి.హెచ్ కృష్ణమూర్తి తెలిపారు. ఆదివారం విద్యార్థులచే అరేబియన్ నైట్ కథలు, బుద్ధుని బోధనలు, ఆలీ బాబా 40 దొంగలు, వినోద కథలు, పిల్లలు రాసిన కథలు, అమ్మ చెప్పిన నీతికథలు, అల్లూరి సీతారామరాజు కథలు చదివించడం జరిగింది. చైల్డ్రన్స్ క్లబ్లో భాగంగా విద్యార్థులకు ఇంగ్లిష్ పదాల పోటీలు నిర్వహించడం అయింది. కార్యక్రమానికి పాఠకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, భోజనం అందజేత

విశాలాంధ్ర-బొబ్బిలి : ఫ్రెండ్ షిప్ డే సందర్భముగా మా వెల్ కమ్ బ్యాచ్ ఫ్రెండ్స్ సర్కిల్. 25 వ వసంతములు పూర్తి చేసుకొన్న తరుణంలో పట్టణం శిరిపురపు వీధి లో వున్నా హ్యాండ్ ఇన్ హ్యాండ్ అనాథ ఆశ్రమము లో పిల్లలకు పుస్తకాలు పెన్నులు మరియు భోజనాలు అందజేశారు. ఈ కార్య క్రమంలో వెల్ కమ్ బ్యాచ్ ఫ్రెండ్స్ లంక రమేష్ , పాలారావు, కంచి అప్పారావు, సన్నీ, మహేష్, కే.వెంకట్రావు, త్రినాథ , విక్రమ్‌సింగ్, గేదెల సతీష్ , వీర్రాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ రేంజ్ పరిధిలో పలువురు సీఐలకు బదిలీలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విశాఖ రేంజ్ పరిధిలో సుమారు 35 మంది సర్కిల్ ఇన్స్పెక్టర్ లకు డిఐజి గోపీనాథ్ జెట్టి బదిలీ చేశారు. దీనిలో జిల్లాకు సంబంధించి ఇంతవరకు మన్యం జిల్లా కొటియాలో పనిచేస్తున్న కే నారాయణరావుకు బొబ్బిలి రూరల్ స్టేషన్, మన్యం జిల్లాలో పనిచేస్తున్న కే రవికుమార్ కు ఎస్.కోట సర్కిల్ కు, బదిలీ చేశారు. ఇక్కడ ఉన్న హెచ్ ఉపేంద్రను రాజం రూరల్ కు బదిలీ చేశారు. ఇక ఇక్కడ ఉన్న ఎస్ శ్రీనివాస్ కు విజయనగరం వన్‌టౌన్ కు, ఇక్కడ పనిచేస్తున్న బండి వెంకటరావును వి ఆర్ విశాఖపట్నం రేంజ్ కు బదిలీ చేశారు. శ్రీకాకుళం టార్చ్ ఫోర్స్ లో పనిచేస్తున్న సి సూరి నాయుడు ను విజయనగరం ట్రాఫిక్ స్టేషన్ కు ఇక్కడ ఉన్న రంగనాథంను విఆర్ కు బదిలీ చేశారు. ఇంతవరకు వీఆర్ లో ఉన్న వి నరసింహమూర్తికి ఎస్ కోటకు ఇక్కడ పనిచేస్తున్న వై మురళీ రావుకు వి ఆర్ కు బదిలీ చేశారు.ఇక చీపురుపల్లిలో పనిచేస్తున్న సిహెచ్ షణ్ముఖరావుకు కొత్తవలసకు ప్రస్తుతం ఇక్కడ ఉన్న వి చంద్రశేఖర్ కు వి ఆర్ కు బదిలీ చేశారు. ఇంతవరకు వి ఆర్ లో ఉన్న సి ప్రసాద్ కు కొత్తవలస సర్కిల్ , పిటిసి లో పనిచేస్తున్న జి రామకృష్ణకు భోగాపురం సర్కిల్ కు ఇక్కడ ఉన్న బి.వి వెంకట్రావుకు వీఆర్ రేంజ్ కు బదిలీ చేశారు. ప్రస్తుతం ఏసీబీ లో ఉన్న టి శ్రీనివాసరావుకు విజయనగరం టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రస్తుతం ఇక్కడ ఉన్న కే రామారావుకు వి ఆర్, ఏసీబీ లో ఉన్న జి ఏ వి రమణకు గజపతినగరం సర్కిల్ కు ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న ఎన్ వి ప్రభాకర్ రావుకు విఆర్ కు బదిలీ చేశారు.

ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ త్రీమెన్ కమిటీలో మాజీ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు చోటు



విశాలాంధ్ర-బొబ్బిలి: విజయవాడలో ఓ ప్రైవేట్ హోటల్లో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ జనరల్ బాడి ప్రత్యేక సమావేశం జరిగింది. ప్రస్తుత అధ్యక్ష శరత్ చంద్రారెడ్డి, కార్యదర్శి గోపీనాథ్ తో పాటు ఇతర సభ్యులు రాజీనామాలు సమర్పించారు. వెంటనే త్రీమెన్ కమీటీనీ అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు ఈ కమిటీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. విజయనగరం జిల్లాకు చెందిన మాజీమంత్రి సుజయ్ కృష్ణ రంగారావు తో పాటు అనంతపురానికి చెందిన మాంచవ్, గుంటూరుకి చెందిన మురళీ కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఎన్నికలు జరిగేంత వరకు త్రీమెన్ కమిటీ ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ నిర్వహణ బాధ్యతలు కొనసాగిస్తుంది.

ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు తీర్పుపై అంబేద్కర్ పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర -బొబ్బిలి: ఇటివల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పై అంబే ద్కర్ పోరాట సమితి అధ్యక్షుడు సోరు సాంబయ్య ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాల ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కౌలు చీరంజీవులు, బొంకెన రాము, డి గోపాల్,పి సూర్య నారాయణ, సోమేశ్వరరావు,యండ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

కాలినడకన పుణ్యగిరి యాత్ర

విశాలాంధ్ర -శృంగవరపుకోట: శృంగవరపుకోట గ్రామం పుణ్యగిరి శ్రీ ఉమా కోటిలింగేశ్వర స్వామి దేవస్థానానికి విజయ నగరం గ్రామం నుండి వినోద్ అనే భక్తుడు కాలికనడకన విచ్చేసి తిరిగి పుణ్యగిరి జలాలతో వారి గ్రామంలో ఉన్నటువంటి శివాలయంలో పుణ్యగిరి జలాలతో అభిషేకం చేస్తానని తెలియజేశాడు. పుణ్యగిరి ఉమా కోటి లింగేశ్వర స్వామి ఆశీస్సులు ఆంధ్రపైన ఉండాలని ఈ కాలినడకను చేస్తున్నానని తెలియజేశారు.

డ్రమ్ము సీడర్ ద్వారా వరి విత్తనాలు

విశాలాంధ్ర-గుర్ల: మండలం లో గరికివలస గ్రామంలో బిజయ్ నర్సింగ్ రావు 10 ఎకరాలు పొలంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో దేశీయ వరి రకాలు మైసు రామ ల్లిక,చిట్టి ముత్యాలు,నవర వరి విత్తన రకాలు ఆర్టిఎల్ ప్రకాష్ రావు, ఆర్టీఓ హేమసుందర్, ఎంఏఓ తిరుపతి రావు, సమక్షంలో లో డ్రమ్ము సీడర్ ద్వారా వరి విత్తనాలు వేయించారు. ఒక ఎకరాకు 10 నుంచి 12 కేజీల విత్తనాలు సరిపో తాయి. కూలీల కొరత నివారించవచ్చు. ప్రకృతి వ్యవసాయంలో కషాయాలు ద్రావకాలు సస్యరక్షణ చర్యలు చేపట్టి తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయాన్ని సంపాదిస్తున్ననని బిజయ్ నర్సింగ్ వివరించారు. క్రోనోవేడర్ ఉపయోగించడంవల్ల కలుపు సమస్యను నివారించు కోలుగుతున్నానని చెప్పారు. దేశీ రకాలు ఉపయోగించటం వలన పురుగులు తెగుళ్ల ఉధృతి ఏమీ ఉండటం లేదని రైతు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విఎఎస్, ఎంటి సూర్యకుమారి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రెడ్డీస్ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు

నేటి నుండి సెప్టెంబరు 2 వరకు పైడితల్లమ్మకు కుంకుమ పూజలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఉత్త రాంధ్రుల ఇలవేల్పు పైడితల్లమ్మకు శ్రావణమాసం సందర్భంగా పైడితల్లి సన్ని ధిలో నేటి నుండి సెప్టెంబరు 2 వరకు శ్రావణమాస సామూహిక కుంకుమ పూజలు జరగ నున్నాయని దేవస్థానం సహాయ కమిషనర్ డీవీవీ. ప్రసాదరావు తెలిపారు. 6, 13, 20, 27వ తేదీల్లో పంచామృతాభిషేకాలు, 9, 16, 23, 30న వచ్చే శుక్రవారాల్లో కుంకుమార్చ నలు ఉంటాయన్నారు. రోజూ శ్రీచక్రార్చన పూజలు జరుగు తాయని, శ్రావణ పౌర్ణమి రోజున స్వర్ణ పుష్పార్చన, ఆగస్టు 30న ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించనున్నామని చెప్పారు. వీటితోపాటు ప్రతిరోజు సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కొరకు ప్రసాదం వితరణతో పాటు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. కావున భక్తులంతా పైడితల్లి అమ్మవారి దేవాల యంలో శ్రావణమాసం లో జరిగే ప్రత్యేక పూజలు కొరకు ఆలయ అధికారులను సంప్రదించి పైడితల్లమ్మ వారి కృపకు పాత్రులు కాగలరని ఆశిస్తున్నామన్నారు.

ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి

మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి

విశాలాంధ్ర-బొబ్బిలి: సోమవారం ఉదయం 10.00 గంటలకు పురపాలక సంఘ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక" మీకోసం కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి పిలుపునిచ్చారు. పట్టణ ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.